నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
07.
6 డిసెంబర్ 2023
పేజీలు 8

## కేరళ న్యాయవాది గిన్నిస్ రికార్డు

న్యాయవాద వృత్తిలో కేరళకు చెందిన ఒక న్యాయవాది గిన్నిస్ రికార్డు సాధించారు. పాలక్కడ్ జిల్లాకు చెందిన బాలసుబ్రమణియన్ మీనన్ నవంబర్ 8 నాటికి 73 ఏండ్ల 60 రోజుల పాటు న్యాయవాద వృత్తిలో కొనసాగుతూ సుదీర్ఘ కాలం న్యాయవాదిగా ఉన్నందుకు గిన్నిస్ రికార్డు సాధించారు. 1950లో న్యాయవాద వృత్తిలోకి వచ్చిన మీనన్ 97 ఏండ్ల వయసులో కూడా కేసులు వాదిస్తున్నారు. తనకు ఆరోగ్యం సహకరించే వరకు ఈ వృత్తిలోనే కొనసాగుతానన్నారు.

**స్వాభావికంగా సున్నిత ప్రాంతం**

- హిమాలయ ప్రాంతం అడుగుభాగంలో ఖండచలనాలు భౌగోళిక పరంగా పటిష్ట శిలలతో కాకుండా షేల్ (సుద్ద) శిలలతో భూ అంతర్భాగ నిర్మాణం ఉండటం, నవీన ముడుత పర్వత శ్రేణి కావడంతో భూ అంతర్భాగంలో అసమతుల్యతలు, భూ కంపాలు, భూపాతాలు, హిమపాతాలు, కొండచరియలు విరిగిపడటం, కుంభవృష్టి వంటి ప్రకృతి విపత్తులకు స్వాభావికంగా అవకాశం ఎక్కువ గల ప్రాంతం కావడంతో విపత్తు సంభావ్యతను ఎక్కువగా కలిగి ఉంది.

**హిమాలయ ప్రాంత పరిరక్షణకు ప్రభుత్వ చర్యలు**

- National mission on sustaining Himalayan Eco system (NMSHE)
- ఈ మిషన్ 2010లో ప్రారంభమైంది. నేషనల్ యాక్షన్ ప్లాన్ ఆన్ క్లైమేట్ చేంజ్ (NAPCC)లో భాగంగా చేపట్టిన 8 ప్రాజెక్టుల్లో ఇది ఒకటి. ఈ మిషన్ పరిధిలోకి హిమాలయ ప్రాంత రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో సుస్థిర వ్యవసాయ భూ వినియోగ పద్ధతుల ప్రోత్సాహం హిమాలయ పర్యావరణ అధ్యయనం పరిశోధన, పర్యావరణ పరిరక్షణ ప్రణాళికలు, ప్రజల్లో

5వ పేజీ తరువాయి

అవగాహన పెంచడం వంటి కార్యక్రమాలు ఈ మిషన్‌లో భాగంగా చేపడతారు.

**SECURE హిమాలయ ప్రాజెక్ట్**

- గ్లోబల్ ఎన్విరాన్‌మెంట్ ఫెసిలిటీ (GEF) ఆధ్వర్యంలో చేపడుతోన్న అంతర్జాతీయ ప్రపంచ వన్యమృగ సంరక్షణా పథకం ఇది. దీనిలో భాగంగా హిమాలయ ప్రాంతపు అల్పైన్ పర్వత గడ్డి భూములు, అడవుల సంరక్షణ, సుస్థిర యాజమాన్య పద్ధతులు, ఆచరణ వంటి చర్యలు తీసుకోబడతాయి.

**మిశ్రా కమిటీ**

- జోషిమఠ్ ప్రాంతంలో భూమి కుంగుబాటుకు సంబంధించి 1976లో మిశ్రా కమిటీ రిపోర్టు ఇచ్చింది. ఈ ప్రాంతంలో అడుగుభాగం ఇసుక, రాళ్లతో కూడి ఉన్నందున భారీ నిర్మాణ పనులకు, పేలుళ్లకు భారీ తవ్వకాలకు అనుమతించొద్దని, విరివిగా చెట్లు పెంచడం ద్వారా భూమిలో పటుత్వాన్ని పెంచాలని సూచించింది.

**మరికొన్ని చర్యల ఆవశ్యకత**

**ప్రాజెక్ట్‌ల రీ అసెస్‌మెంట్**

- ఉత్తర కాశీ టన్నెల్ కూలిన ఉదంతం ఎన్విరాన్‌మెంట్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్‌లోని లోపాలను బహిర్గతం చేసిన దరిమిలా ప్రస్తుతం కొనసాగుతున్న అన్ని భారీ ప్రాజెక్ట్‌లకు సంబంధించిన ఎన్విరాన్‌మెంట్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్‌ను మరోసారి చేపట్టాల్సిన అవసరం ఉంది.

**వాహనాల నియంత్రణ**

- పర్యాటకుల రద్దీతో పెరిగిన వాహనాల రాకపోకల వల్ల పెరిగిన భూతాపం బ్లాక్ కార్బన్ కణాల మేటలు హిమానీ నదాలను, మంచు ఫలకలను దెబ్బతీస్తుండటంతో ప్రైవేట్ వాహనాలను నియంత్రించి హరిత ఇంధనాలతో నడిచే ప్రజారవాణాను ఈ ప్రాంతంలో ప్రోత్సహించాలి.

**నిబంధనలు శిక్షలు కఠినతరం**

**సుస్థిరతకు ప్రోత్సాహం**

- భవన నిర్మాణ, భారీ ప్రాజెక్ట్‌ల పరమైన అనుమతులు, పర్యాటకుల వ్యర్థాల పారబోతలపై ఆంక్షలను కఠినతరం చేసి శిక్షలు జరిమానాల తీవ్రతను పెంచాల్సి ఉంది. సుస్థిర నిర్మాణాలు, సుస్థిర పర్యాటకాన్ని ప్రోత్సహించాలి.
- హిమాలయ ప్రాంత భౌగోళిక పరిస్థితులకు అనుగుణమైన ఎన్విరాన్‌మెంట్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్‌ను ప్రత్యేకంగా నిర్వహించాలి.

**అంతర్జాతీయ సంఘటితత్వం**

- హిమాలయ ప్రాంత పరిరక్షణకు ఆ భౌగోళిక వాతావరణ పరిస్థితులు గల దేశాలతో, పర్యావరణ పరిరక్షణ సంస్థలతో, ముఖ్యంగా హిమాలయ ప్రాంత దేశాలతో ఒక సంఘటిత నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసి పరిశోధన, సాంకేతికత విధాన ప్రణాళికల పరమైన విజ్ఞానాన్ని, సహకారాన్ని పరస్పరం అందించుకోవాలి.
- వాతావరణ మార్పులను అరికట్టడానికి చేపడుతున్న యునైటెడ్ నేషన్స్ ఫ్రేమ్‌వర్క్ కన్వెన్షన్ ఆన్ క్లైమేట్ చేంజ్ (UNFCCC) క్యోటో ప్రొటోకాల్, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు వంటివాటి సాధనల దిశగా దేశీయంగా చేపట్టాల్సిన చర్యలు సాధించాల్సిన లక్ష్యాల పరంగా మరింత నిబద్ధతను కలిగి ఉంది.
- పై చర్యలతోపాటు హిమాలయ ప్రాంత భౌగోళిక పర్యావరణ పరమైన సున్నితత్వం దృష్ట్యా ఆయాప్రాంతాల క్యారీయింగ్ కెపాసిటీ (ఒక ప్రాంతం ఎంత జనాభాకు సుస్థిర ఆవాసాన్ని కల్పించగలదో ఆ స్థాయి)ని బట్టి మాత్రమే నివాస అనుమతులు, పర్యాటక అనుమతులు ఇవ్వడం, ఆర్థిక కార్యకలాపాల కోసం ప్రకృతి వనరులను కొల్లగొట్టడం వంటి చర్యలను అరికట్టడం మొదలైనవి పరిరక్షణా చర్చలు చేపట్టినపుడే హిమాలయాలను మానవ కార్యకలాపాల ప్రభావానికి లోనవకుండా విపత్తులు రాకుండా నిలువరించగలం.

6వ పేజీ తరువాయి..

- అత్యధిక పరుగులు చేసిన టీం– ఈ వరల్డ్ కప్‌లో అత్యధిక పరుగులు చేసిన టీం దక్షిణాఫ్రికా. శ్రీలంకతో న్యూఢిల్లీలో జరిగిన మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా జట్టు 5 వికెట్లకు 428 పరుగులు చేసింది.
- అత్యల్ప పరుగులు చేసిన టీం– భారత్‌తో ఆడిన శ్రీలంక 19.4 ఓవర్లలో 55 పరుగులకే ఆలౌట్ అయ్యింది.
- అత్యధిక పరుగులు చేసిన కెప్టెన్– ప్రపంచ కప్‌లో అత్యధిక పరుగులు చేసిన కెప్టెన్‌గా రోహిత్ శర్మ (597) రికార్డు నెలకొల్పాడు. న్యూజిలాండ్ కెప్టెన్ కేన్ విలియమ్సన్ (2019లో 578) రికార్డును అధిగమించాడు.
- అత్యధిక పరుగులు చేసిన మ్యాచ్– ధర్మశాలలో ఆస్ట్రేలియా (388/10 ఆలౌట్), న్యూజిలాండ్ (383/9) జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో మొత్తం 771 పరుగులు వచ్చాయి. ప్రపంచ కప్ టోర్నీ చరిత్రలో ఇదే అత్యధికం.
- అత్యధిక వ్యక్తిగత స్కోర్– ఈ ప్రపంచ కప్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోర్ నమోదు చేసిన క్రికెటర్‌గా ఆస్ట్రేలియా బ్యాటర్ మ్యాక్స్‌వెల్ నిలిచాడు. ఇతడు అఫ్గానిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో 128 బంతుల్లో 201 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఈ మ్యాచ్‌లో 21 ఫోర్లు, 10 సిక్స్‌లు కొట్టాడు.
- అత్యుత్తమ బౌలింగ్– భారత పేసర్ మహమ్మద్ షమీ న్యూజిలాండ్‌తో ముంబైలో జరిగిన సెమీ ఫైనల్లో 57 పరుగులు ఇచ్చి, 7 వికెట్లు తీశాడు. వన్డేల్లో ఓ భారత బౌలర్ 7/57 అత్యుత్తమ ప్రదర్శన ఇదే. ఒక వన్డేలో 7 వికెట్లు తీసిన తొలి భారత బౌలర్ కూడా షమీనే.
- ఈ జాబితాలో మెక్‌గ్రాత్ (ఆస్ట్రేలియా 7/15 నమీబియాపై 2003లో), బికెల్ (ఆస్ట్రేలియా 7/20 ఇంగ్లండ్‌పై 2003లో), టిమ్ సౌథి (న్యూజిలాండ్ 7/33 ఇంగ్లండ్‌పై 2015లో), విన్‌స్టన్ డేవిస్ (వెస్టిండీస్ 7/51 ఆస్ట్రేలియాపై 1983లో) ఉన్నారు.
- అత్యధిక భాగస్వామ్యం– న్యూజిలాండ్ క్రికెటర్లు రచిన్ రవీంద్ర, డెవాన్ కాన్వే ఇంగ్లండ్‌పై 273 పరుగులు చేశారు.
- ఫాస్టెస్ట్ సెంచరీ– గ్లెన్ మ్యాక్స్‌వెల్ నెదర్లాండ్స్‌పై 40 బంతుల్లో సెంచరీ చేశాడు.



| పేరు | శతకాల సంఖ్య | ఇన్నింగ్స్‌లు |
|---|---|---|
| కోహ్లీ | 50 | 279 |
| సచిన్ | 49 | 452 |
| రోహిత్ శర్మ | 31 | 253 |
| పాంటింగ్ | 30 | 365 |
| జయసూర్య | 23 | 433 |

**విరాట్ కోహ్లీ శతకాలు**

| ప్రత్యర్థి | సెంచరీలు | మ్యాచ్‌లు |
|---|---|---|
| శ్రీలంక | 10 | 53 |
| వెస్టిండీస్ | 9 | 43 |
| ఆస్ట్రేలియా | 8 | 48 |
| న్యూజిలాండ్ | 6 | 31 |
| బంగ్లాదేశ్ | 5 | 16 |
| దక్షిణాఫ్రికా | 5 | 31 |
| పాకిస్థాన్ | 3 | 16 |
| ఇంగ్లండ్ | 3 | 36 |
| జింబాబ్వే | 1 | 8 |

**ప్రపంచ కప్ విజేతలు - కెప్టెన్**

1) 1975– వెస్టిండీస్– క్లైవ్ లాయిడ్
2) 1979– వెస్టిండీస్– క్లైవ్ లాయిడ్
3) 1983– భారత్– కపిల్‌దేవ్
4) 1987– ఆస్ట్రేలియా– అలెన్ బోర్డర్
5) 1992– పాకిస్థాన్– ఇమ్రాన్ ఖాన్
6) 1996– శ్రీలంక– అర్జున రణతుంగ
7) 1999– ఆస్ట్రేలియా– స్టీవ్ వా
8) 2003– ఆస్ట్రేలియా– రికీపాంటింగ్
9) 2007– ఆస్ట్రేలియా– రికీపాంటింగ్
10) 2011– భారత్– మహేంద్రసింగ్ ధోని
11) 2015– ఆస్ట్రేలియా– మైకేల్ క్లార్క్
12) 2019– ఇంగ్లండ్– ఇయాన్ మోర్గాన్
13) 2023– ఆస్ట్రేలియా– కమిన్స్

## ప్రపంచ కప్ వివరాలు

| ఏడాది | ఆతిథ్య దేశం | వేదిక | విజేత | రన్నర్ | తేడా | ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ |
|---|---|---|---|---|---|---|
| 1975 | ఇంగ్లండ్ | లార్డ్స్ మైదానం | వెస్టిండీస్ | ఆస్ట్రేలియా | 17 పరుగులు | క్లైవ్ లాయిడ్ |
| 1979 | ఇంగ్లండ్ | లార్డ్స్ మైదానం | వెస్టిండీస్ | ఆస్ట్రేలియా | 92 పరుగులు | వివ్ రిచర్డ్స్ |
| 1983 | ఇంగ్లండ్, వేల్స్ | లార్డ్స్ మైదానం | భారత్ | వెస్టిండీస్ | 43 పరుగులు | మొహిందర్ అమర్‌నాథ్ |
| 1987 | భారత్, పాకిస్థాన్ | ఈడెన్ గార్డెన్ | ఆస్ట్రేలియా | ఇంగ్లండ్ | 7 పరుగులు | డేవిడ్ బూన్ |
| 1992 | ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ | మెల్ బోర్న్ క్రికెట్ గ్రౌండ్, మెల్‌బోర్న్ | పాకిస్థాన్ | ఇంగ్లండ్ | 22 పరుగులు | వసీం అక్రం |
| 1996 | పాకిస్థాన్, ఇండియా, శ్రీలంక | గడాఫీ స్టేడియం లాహోర్ | శ్రీలంక | ఆస్ట్రేలియా | 7 వికెట్లు | అరవింద డి సిల్వా |
| 1999 | ఇంగ్లండ్, వేల్స్, స్కాట్‌లాండ్, ఐర్లాండ్, నెదర్లాండ్స్ | లార్డ్స్ మైదానం | ఆస్ట్రేలియా | పాకిస్థాన్ | 8 వికెట్లు | షేన్‌వార్న్ |
| 2003 | దక్షిణాఫ్రికా, జింబాబ్వే, కెన్యా | వాండర్స్ స్టేడియం జొహాన్నెస్ బర్గ్ | ఆస్ట్రేలియా | భారత్ | 125 పరుగులు | రికీపాంటింగ్ |
| 2007 | వెస్టిండీస్ | కింగ్స్‌టన్, ఓవల్ | ఆస్ట్రేలియా | శ్రీలంక | 53 పరుగులు | ఆడం గిల్‌క్రిస్ట్ |
| 2011 | భారత్, శ్రీలంక, బంగ్లాదేశ్ | వాంఖడే స్టేడియం | భారత్ | శ్రీలంక | 6 వికెట్లు | ఎంఎస్ ధోనీ |
| 2015 | ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ | మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్ | ఆస్ట్రేలియా | న్యూజిలాండ్ | 7 వికెట్లు | జేమ్స్ ఫాల్కనర్ |
| 2019 | ఇంగ్లండ్, వేల్స్ | లార్డ్స్ మైదానం | ఇంగ్లండ్ | న్యూజిలాండ్ | బౌండ్రీ కౌంట్ ద్వారా విజేతగా నిర్ణయించారు | బెన్‌స్టోక్స్ |
| 2013 | భారత్ | నరేంద్ర మోదీ స్టేడియం | ఆస్ట్రేలియా | భారత్ | 6 వికెట్లు | ట్రావిస్ హెడ్ |

4వ పేజీ తరువాయి

Universities available, living expenses, and other opportunities and facilities available.

- Boston is the capital of Massachusetts. The top institutions in this city are Harvard University, Massachusetts Institute of Technology, Boston University, Northeastern University, Tufts University, and Massachusetts University.
- New York has top colleges like Columbia University, New York Institute of Tech nology, and Cornell University.
- San Francisco has universities like Stanford University, University of California (Berkeley).
- Los Angeles has renowned educational centres like the University of California (UCLA), California Institute of Technology (Caltech).
- Chicago is home for the University of Chicago, Northwestern University, University of Illinois, Illinois Institute of Technology, etc.
- Atlanta has famous universities like Georgia Institute of Technology, Emory University, and Georgia State University.
- Philadelphia has esteemed universities like the University of Pennsylvania, Swarthmore College, Drexel University, and Temple University.
- Washington DC.has some top universities like Georgetown University, George Washing ton University, American University, and Howard University.
- Pittsburgh has Carnegie Mellon University and Pittsburgh University.
- San Diego has the University of California San Diego and San Diego University.
- The other cities students prefer are Seattle, Baltimore, Houston, Miami, Buffalo, etc. Plan and choose the college and city of your choice wisely.

**QS World Top 25 ranked universities in the USA**

- Massachusetts Institute of Technology (MIT)
- Stanford University
- Harvard University
- California Institute of Technology
- University of Chicago
- University of Pennsylvania
- Princeton University
- Yale University
- Cornell University
- Columbia University
- Johns Hopkins University
- University of Michigan-Ann Arbor